ప్రకటన

ఇందుమూలముగా తెలియచేయునదేమనగా శ్రీమతి అంకర్ల లక్ష్మమ్మ భర్త వెంకయ్యగారి ఇల్లు రాంనగర్‌లో ఇంటి నం. 1-9-218 నుండి 1-9-220 నంబర్లుగల దానిని నేను ఖరీదు చేయుచున్నాను. కావున ఈ ఇల్లుపై వివిధమైన హక్కులున్నను ఏ వారసులున్నను వారములోగా క్రింది అడ్రసుకు వచ్చి తెలుసుకొనవలయును. తదుపరి ఎట్టి అభ్యంతరములు చెల్లవు.

ఇట్లు

కుంట్ల నారాయణ

తండ్రి ముత్తయ్య

అడ్రసు: బారామల్లయ్య,

రాంనగర్ ఇంటి. నం. 1-7-717.

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1946 102070 సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd No H 92

శ్రీ సాయిబాబా ప్రసన్న: శుభవార్త!

ఆంధ్ర ప్రఖ్యాత జ్యోతిష్కులు

హైదరాబాద్ పురజనుల కోరికపై ఏప్రిల్ 10 వ తేది ఆదివారం సాయంత్రం 5.0 గం॥ వరకు మీదురు హోటలు బృందావనము రూము నంబరు 40, టెలిఫోన్. 44561

వీరు ఆత్మశక్తి చేత ముఖము చూచి అద్భుతముగ జ్యోతిష్యము చెప్పగలరు. హస్తము జాతకం వ్రాయుట చూచి చెప్పుటలో పేరుగాంచి యున్నారు. వీరి ప్రత్యేకత దుష్టగ్రహ సర్వ వ్యాధులకు శాంతిచేయుటలో ఆరితేరిన నిపుణులు. వీరి ఆత్మశక్తి చేత తనచేతిమంచి దైవప్రసాదము విభూది ఇవ్వటములో సందేహములేదు.

సంపుటి: 19 సంచిక: 90 ** హైదరాబాదు, ఆదివారం 10-4-1966 ** 6 పేజీలు 10 పైసలు

మెకాంగ్ కమిటి 9వతేదిన హైదరాబాద్ నుండి సికింద్రాబాద్‌కు చేరినప్పుడు రైల్వేస్టేషన్‌వద్ద సమాచారశాఖ డైరెక్టరు శ్రీ టి. రామచంద్రరావు స్వాగతమిచ్చారు.

దేశ స్వాతంత్ర్య రక్షణకు ఆహార స్వయం సమృద్ధి

సాధించవలసిన అవసరాన్ని వివరిస్తూ రాష్ట్రాల ముఖ్యమంత్రుల, ఆహార మంత్రుల సమావేశములో భారత ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

రానున్న కొద్దిసంవత్సరాల్లో ఆహారోత్పత్తిలో స్వయంసమృద్ధిని సాధించకపోతే మనదేశం గొప్పదనేశాయి. స్వతంత్రతదేశమని కూడా చెప్పుకోనే అర్హత కోల్పోతాము అని భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు హెచ్చరించారు.

రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆహార మంత్రుల సమావేశాన్ని ప్రారంభిస్తూ ప్రధాని ఈ హెచ్చరికను చేశారు.

ఆహారోత్పత్తిలో అభివృద్ధి సాధించకపోతే భారతదేశానికి భవిష్యత్తే శూన్యమని శ్రీమతి గాంధి చెప్పారు.

నాల్గవ ప్రణాళిక కాలం చాలా ముఖ్యమైనదనీ, అందులో మొదటి సంవత్సరం అత్యంత ప్రధానమయినదన్నారు. వ్యవసాయోత్పత్తిని అభివృద్ధిని సాధించుకుంటేనేజీవనాళా పెరుగుదలను అరికట్టవలసివుంటుందన్నారు.

తమ విదేశీ యాత్రానుభవాన్ని వివరిస్తూ భారతదేశానికి ఆహార పదార్థాలు, ఆర్థిక స్వయం అభివృద్ధికి టానికి పలుదేశాలు తమ సంసిద్ధతను తెలియచేశాయన్నారు. నాల్గవ ప్రణాళిక నిర్వహణ ఇప్పుడె తోలి అడుగుగా కనుపిస్తున్నదని ఇదొక పెద్ద విషయమని ప్రధాని చెప్పారు.

తమయాత్ర సందర్భంలో నాలుగు అగ్రరాజ్యాధినేతలను కలుసుకొన్నామని మన అంతర్జాతీయ విధానాలనూ ఆర్థిక విధానాలను వారిపుడుచక్కగా అవగాహన చేసికొనగలుగుతున్నారని శ్రీమతి గాంధి అన్నారు 'నేను దేశములో లేకుండా వున్నది పదిరోజులే అయినా ఈ కొద్దికాలంలో భారతదేశ సమస్యలను ప్రపంచ సమస్యలతో అన్వయించి బహుముఖంగా పరిశీలించే అవకాశము లభించింది'' అని ప్రధాని వివరించారు.

భారతదేశంలో వర్షాభావమువల్ల దెబ్బతిన్న ఆహారధాన్యాల అభివృద్ధి దెబ్బతిన దేశాలవారు అభివృద్ధి దెబ్బతిన్న దేశాలవారి సమస్యలను అర్థముచేసుకొనుటకు తోడ్పడిందన్నారు. భారతదేశాన్నున్న అంతర్జాతీయ సానుభూతి, సత్వరం భారతదేశానికి ఆహార పదార్థాలను తరలించాలని తమం ఆలస్యము చేయకుండా అమెరికా కాంగ్రెసు బిల్లును ఆమోదించటము నిదర్శనమన్నారు.

మనం స్వయంపోషకత్వ సాధనకు కృషిచేస్తున్నామన్న విశ్వాసం కలుగకపోతే విదేశీ మిత్రులు మనకు సహాయము చేయరని ప్రధాని చెప్పారు.

ఆహార రంగాలలోని పైఫలితాలు మనం మూడు ప్రణాళికల కాలంలో సాధించిన విజయాలను విస్మరింపచేయలేవన్నారు పదిహేను సంవత్సరాల కాలంలో మన వ్యవసాయోత్పత్తులు 70 శాతం పెరిగాయన్నారు. మరింత అభివృద్ధి త్వరలో సాధింతమన్నామన్న విషయాన్ని మనం విస్మరించకూడదన్నారు.

కొలిదళలో ఉత్పత్తి అభివృద్ధి అధిక భూకౌలుగానికి నేద్యం చేయటం లేకనూ, సాగుపనరులవల్లనూ అరిగిందన్నారు. అధునాతన పద్ధతులమీద నీటిపారుదలచేయటం పారంభించామన్నారు

రెండవ దళలో అధికఫలసాయాన్నిచ్చే మేలుజాతి విత్తనాల వాడకం, అధిక పెట్టుబడులుపెట్టే ఎకరానికి పండే పంటదిగుబడిని అధికముచేసే కార్యక్రమాన్ని ప్రారంభించామని ప్రధాని వివరించారు.

రసాయన ఎరువుల వాడకం అభివృద్ధిని వివరిస్తూ 1965-66వ సంవత్సరములో ఆరులక్షల నత్రజని ఎరువులను వాడామని వచ్చే సంవత్సరం పదిలక్షల టన్నులవరకూ వాడబడుతుందని చెప్పారు పైటన్నులకు అప్పుకింద 450 కోట్ల రూపాయలు ఇవ్వబడతాయన్నారు. గ్రామాలకు విద్యుత్ సౌకర్యము కలిగించుటకు 40కోట్ల రూపాయలు ఖర్చుచేయనిశ్చయమైందన్నారు. నాల్గవ ప్రణాళిక కాలములో అధికఫలసాయాని చ్చే విత్తనాల వాడకమువల్ల ఆహార ధాన్యాల ఉత్పత్తి 3.25కోట్లటన్నులు పెరుగుతుందన్నారు ఉత్పత్తిపెంచే మార్గంలో ఇప్పుడు దేశం పురోగమిస్తున్నదని చెబుతూ గమనవేగంతగ్గకుండాచూడాలన్నారు

ఆహారోత్పత్తుల పెంచుటకు తగిన కార్యక్రమాన్ని సమావేశం నిర్ణయించాలని ప్రధాని సూచించారు.

కార్యక్రమం అమలుపరచటంలో ఏ అధికారి ఎట్టి బాధ్యతను స్వీకరించాలో కేంద్రం, రాష్ట్రాలు నిరవధికంగ వలసిన బాధ్యతలెట్టివి అన్న విషయాలను కూడా ప్రధాని ప్రస్తావించారు

మంచి కార్యాన్ని త్వరగా సాధించివారిని అభినందించాలిగాని ఎవరు కార్యనిర్వహణలో విఫలులయినారు అని వాదన వారవ్వాకూడదు.

వ్యవసాయోత్పత్తిజిల్లాస్థాయిలో జిల్లా ఉత్పత్తి అధికారిరాష్ట్రస్థాయిలో కమిషనరు బాధ్యత వహించటము కేంద్రాలు నిర్వహించవలసిన విధులు కూడా విభజించటం కూడా సంతృప్తికరంగా వున్నదన్నారు.

అన్ని విషయాలలోను రాష్ట్రాలను కేంద్రం ఆదుకుంటుందని ప్రధానిహామీ

(చివరిపేజీ చూడుడు)

నాగరాజకీయ సమస్యపై రేపు, ఎల్లుండిచర్చలు

ముఖ్యంగా కాల్పుల విరమణ ఉల్లంఘనలను గురించిన పరిశీలనతో రెండోదఫా చర్చలు మొదలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, కుమారోనుఖైన్ నాయకత్వాన గల నాగవిప్లవ కారుల ప్రతినిధి వర్గము నేడు తమ రెండవదఫా చర్చల్ని ప్రారంభించారు. నేటి సమావేశం గంటసేపు సాగింది. కాల్పుల విరమణ అమలుపరచడములో ఎదురయ్యే సమస్యల్ని గురించి అధికభాగం చర్చలు సాగాయి.

నాగరాష్ట్రపు రాజకీయ స్వయపాలనపై సోమ, మంగళ వారాలలో పరిశీలన జరుగుతుందని అస్సాంముఖ్యమంత్రి శాంతిసంఘం సభ్యుడునగు శ్రీ బి. పి. చాలిహా చెప్పారు.

జటిలమైనదిగా అపరిష్కృతంగా వున్న రాజకీయ వివాదాన్ని సమగ్రంగా పరిష్కరించుకొనే అవకాశాల్ని తిరిగి కొత్తగా పరిశీలిస్తామని నాగ విప్లవ ప్రతినిధివర్గ నాయకుడు సుఖై నేటిచర్చల అనంతరం విలేకరులతో అన్నాడు. నేడు సహృద్భావ వాతావరణంలో సమావేశం జరిగినట్లాతడు చెప్పాడు కాల్పుల విరమణ ఉల్లంఘనలు తమకుసంబంధం వున్న సంఘటనలు గురించి నేడుచర్చలు జరిగాయనీ ఈవ్యవహారాలపయి శాంతి సంఘము వారు ప్రభుత్వాధి కారులతో మాట్లాడుతారని సుఖై అన్నాడు శాంతిరక్షణను మరింతసుదృఢపరచాలని తమ ప్రతినిధి వర్గం కోరినట్లు కూడా ఆతడన్నాడు. చర్చల్లో విదేశాల్లో వున్న సభ్యులుకూడా పాల్గొనే అవకాశాలివ్వాలని తాము యింకనరే ప్రధానికి విజ్ఞప్తి చేశామని కూడా నాగ ప్రతినిధి వర్గ నాయకుడు చెప్పాడు

ప్రధాని శ్రీమతి ఇందిరతో పాటు విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ దినేశ్ సింగ్ ఈ చర్చలలో పాల్గొన్నారు

విశాఖ, విజయవాడ, వరంగల్లు పారిశ్రామికవాడల దస్థితి

ప్రణాళికా శాఖకుచెందిన ఇవాల్యుయేషన్ కమిటి రిపోర్టు వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 9

విశాఖపట్టణం, వరంగల్లు విజయవాడలలోని పారిశ్రామిక వాడల పనివిధానాన్ని రాష్ట్ర ప్రణాళికా శాఖకుచెందిన ఇవాల్యుయేషన్ కమిటి కొన్ని ముఖ్యాంశాలను ఎత్తి చూపి వాటిని వెంటనే సరిదిద్దుటకు కొన్ని సూచనలు చేసింది.

మొదటిలోపం, పారిశ్రామిక వాడ నిర్మాణానికి శాంక్షన్ వచ్చిన తరువాత యెంతోకాలం గడచిన తరువాతగాని నిర్మాణం ప్రారంభం కాకపోవటం ఇంతకాలం నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం కేంద్రమువద్ద పుచ్చుకున్నఅప్పు మూలధనపడి మూలుగుతూవుంది దానివల్ల ఫలితం పొందకపోగా వడ్డీమాత్రం భారంగా పెరుగుతూనే వుంది.

నిర్మాణం పూర్తిఅయిన తరువాత పారిశ్రామికులు విశాఖపట్టణం పారిశ్రామిక వాడను ఆక్రమించటానికి చాలకాలముపట్టింది. ఈ జాప్యంఫలితముగా రాష్ట్రం కేంద్రానికి వడ్డీకింద 8కోటేల రూపాయలు చెల్లించవలసి వచ్చింది, దానికి పొందిన ఫలితం శూన్యంమాత్రమేగాదు, పారిశ్రామిక వాడమీద కిరాయిగారావలసిన 44వేల రూపాయలను ప్రభుత్వం కోల్పోయింది.

విజయవాడ పారిశ్రామిక వాడకు కేంద్రంనుండి అడ్డుకూడదన లేకుండా పదినెల్లుపడివుంచి, ఈ పదినెల్లకూ వడ్డీ దండుగకాగా, నిర్మాణం తరువాత పారిశ్రామికులు అక్రమించుకోవటంలో జరిగిన కాలవ్యయం వల్ల 16వేల రూపాయలు కిరాయిరూపేణ నష్టమైపోయింది.

నిర్మాణం పూర్తయిన తరువాత కూడా పారిశ్రామికులు అక్రమించకపోవటానికి కారణము లేకపోలేదు, ముందుచూపు లేకుండా నిర్మాణం సాగించటమే ఈలోపమని ఇవాల్యుయేషన్ కమిటి సూచించింది. పారిశ్రామికవాడలో పరిశ్రమ పెట్టుటకు తగినవారు దొరకకపోవటమే జాప్యానికి కారణమని పరిశ్రమలశాఖ వారంటున్నారు.

ఇక వరంగల్లు పారిశ్రామికవాడ సంగతి పూర్తిగా భిన్నముగా వుంది. పారిశ్రామికవాడలోని పరిశ్రమలకు ముడిసరుకుల సరఫరా తగినంతగా లేదు. అందుచేత కొన్ని పరిశ్రమలు మూతపడ్డాయి. మరికొన్ని పరిశ్రమల యజమానులు కిరాయి చెల్లించకపోవటముచేత వారిని అధికారులు బయటకుపంపివేశారు

ఈపరిస్థితులవల్ల పారిశ్రామిక వాడలో పర్యరచిన సౌకర్యాలను వినియోగించుకొనే స్థితిలేకుండా పోయింది.

విశాఖపట్టణం. విజయవాడ పారిశ్రామికవాడలలో పర్యరచిన సౌకర్యాలలో పదకొండుపంతు ఉపయోగించబడటంలేదు.

విశాఖపట్టణంలోని పారిశ్రామిక వాడలో ఫ్యాక్టరీస్థలాలు సంతృప్తికరంగా ఉపయోగించుకోబడటంలేదని ఇవాల్యుయేషన్ కమిటి అభిప్రాయపడింది.

ఈ అనుభవాల దృష్ట్యా నాల్గవ ప్రణాళికాకాలంలో పారిశ్రామిక వాడలను విస్తరించటానికి త్వరపడి ఎట్టి చర్యలూ తీసికోవద్దని కమిటి ప్రభుత్వానికి సూచించింది.

మరొక ఆశ్చర్యకరమయిన విషయాన్ని కమిటిఉదహరించింది మూడు పారిశ్రామిక వాడలలోనూ ఉన్న 76 పరిశ్రమలలో పదిహేను మాత్రమే కమిటివారు పిల్చినపుడు పనిచేస్తున్నాయి మిగిలినవి పనిచేయటంలేదు.

పారిశ్రామిక వాడలలో పనిచేసే ప్రభుత్వసిబ్బంది అవసరమైనదానికన్న అధికంగా వున్నట్లు ఇవాల్యుయేషన్ కమిటి పేర్కొన్నది.

శ్రీమతి గాంధి-అయూబ్ సమావేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

భారత్ పాకిస్తాన్‌లమధ్య కలతిన్న విభేదాల్ని రూపుమాపి, శాంతియుత వాతావరణాన్ని ప్రతిష్ఠించటానికి అయూబ్-ఇందిరాగాంధీల సమావేశం హర్షణీయమైనదని, రెండుదేశాల మధ్య తిరిగి పూర్వపు మైత్రిని నెలకొల్పటానికి ఆదర్శకమే మార్గమని సోవియటు ప్రధాని శ్రీ కోసిగిన్, అమెరికా అధ్యక్షుడు శ్రీ జాన్సన్‌లు అభిప్రాయ పడుతున్నట్లు తూడిగా తెలుస్తున్నది.

శ్రీమతి ఇందిరాగాంధి ఇటీవల మాస్కో, వాషింగ్టన్‌లను సందర్శించినపుడు వారు అమెరికు తమ అభిప్రాయాన్ని వెల్లడించారని తెలుస్తున్నది.

రెండు నెలల క్రితం భారత ప్రభుత్వం ఇదే విషయాన్ని పాకిస్తాన్‌లో ప్రస్తావించింది. కాని ఆయూబ్, భుట్టో అభ్యంతరపడటం కారణంగా భారత ప్రభుత్వం, పాకిస్తాన్ అధ్యక్షుల సమావేశం కొనసాగలేదు,

(యు. పి. యస్.)

పాకిస్తాన్‌లో ఆర్గురు హంతకుల పరారీ

కరాచి, ఏప్రిల్ 9

ఒక జైలునుండి మరొకజైలుకు బదిలీ చేయబడుతున్న ఆరుగురు హంతకులు నేడు రైల్లో నుండి తప్పించుకొని పారిపోయారు. పోలీసులు దేశవ్యాప్తంగా వారికోసం వేట సాగిస్తున్నది.

గతసంవత్సరం మరణశిక్ష విధించబడిన ఈహంతకులు చేతులకున్నన్న బేడీలను తెగగొట్టుకొని ఇక్కడికి400మైళ్ళ దూరాన లయాల్‌పూర్ ముల్తాన్‌ల మధ్య తప్పించుకొని ఖరాచైనారు

నాగరాష్ట్రం నుండి పార్లమెంటరీ ఎన్నికలు

పశ్చిమరిలో ప్రధాన ఎన్నికల అధికారుల సమావేశం

పశ్చిమరి (ఎం.పి), ఏప్రిల్ 9

మధ్యప్రదేశ్ నేనవి రాజధాని అయిన పశ్చిమరిలో వివిధ రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారులతో నేడు దీర్ఘమైన సమావేశాన్ని ప్రారంభించి వాలుగో జనరల్ ఎన్నికల ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ శ్రీ కె.వి. కె. సుందరంసమావేశాన్ని ప్రారంభించారు. మూడుయూనియన్ ప్రాంతాలలోనూ పరోక్షాన ఓటింగ్ పద్ధతి ప్రవేశపెట్టాలని నాగరాష్ట్రం నుండి తొలిసారిగా పార్లమెంటరీ ఎన్నికలు జరగాలని ఆయన పేర్కొన్నారు.

పంజాబ్‌లో నాయకత్వం మారనక్కరలేదట

శ్రీ కామరాజ్‌కు ముఖ్యమంత్రి శ్రీ రాంకిషన్ వివరణ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీరాంకిషన్ నేడు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌ను కలిశారు జరగంటసేపు ఇరువురూ చర్చించుకున్నారు.

పంజాబ్ శాసనసభా కాంగ్రెస్ పార్టీలో అధికసంఖ్యాబలం తనకే ఉన్నదని శ్రీరాంకిషన్ తెలిపినట్లు పంజాబ్‌లో రాజ్యాంగ పరిస్థితిచిన్నాభిన్నంకాలేదని వివరించినట్లు తెలుస్తున్నది. కాగా పంజాబ్‌లో రాష్ట్రపరిపాలనగాని, నాయకత్వం మార్పుగాని అనావశ్యకమని వాదించబడుతున్న దట పార్టీలో కొందరు తనపై వత్తిగట్టుకొని వ్యతిరేక ప్రచారం కావిస్తున్నట్లు శ్రీరాంకిషన్ తెలిపారు.

అశాంతి నాయకుడు సంత్‌ఫతేసింగ్ అనుయాయులు ఉత్తంసింగ్‌దుగ్గల్ (ఎం పి.) లక్ష్మణ్‌సింగ్‌గిల్ (ఎం.ఎల్.ఏ.) కూడా నేడు కాంగ్రెసు అధ్యక్షుని కలిశారు స్వల్పమైన సరిహద్దు పర్దుపాట్లతో ఇప్పటి పంజాబీ ప్రాంతం నుండే పంజాబీసుబా ఏర్పాటు జరగాలని వారుకోరినట్లు తెలుస్తున్నది. కొత్త రాష్ట్రాల నిర్మాణానికి సంబంధించినబిల్లు ఆమోదించబడాలని పంజాబ్ శాసనసభ సమావేశం జరగాలనికూడా వారు కోరారట.

జాతీయ పొదుపు ఉద్యమం పాటల పోటీ ఫలితాలు

హైదరాబాద్, ఏప్రిల్ 9

గత ఫిబ్రవరి లో ఆంధ్రప్రదేశ్ జాతీయ పొదుపు ఉద్యమ సంస్థ చిన్న మొత్తాల పొదుపు ప్రచారానికి గాను నిర్వహించిన పాటలు, గేయాల పోటీ ఫలితాలు యీదిగువ ఇవ్వబడుతున్నాయి.

ఇంగ్లీషు: ప్రథమబహుమతి రు.100 నేషనల్ సేవింగ్స్-శ్రీ దిలీప్‌కుమార్ తోషి. ద్వితీయకథం విశేష వర్ధనీ కళాశాల, హైదరాబాదు, ద్వితీయ బహుమతి రూ 50 సీట్‌ను అండ్రిహెచ్. శ్రీ ఎస్. సత్యనారాయణమూర్తి, స్టోర్ సెక్షన్ ఎ.పి.పెట్రోల్ బుక్ ప్రెస్, హైదరాబాదు. తృతీయ బహుమతి; ఒక్కొక్కటి రూ. 25 దిశాల్ ఆఫ్ సేవింగ్స్-శ్రీ కె. గోపాలకృష్ణమూర్తి 1-8-488, చిక్కడపల్లి, హైదరాబాదు-20 టైమ్‌ఫర్ యు, వేఫర్ యు శ్రీ జి. వెంకటరావు, శేరావు అర్. నరసయ్య, చిలకలగూడ, సిమెంట్ ఫైల్. హెచ్. ఎం. 162 సికింద్రాబాదు-25.

పాకిస్తాన్‌లో తూర్పు పాకిస్తాన్‌లో ~~పురుషులు, మహిళలు~~

1000 మంది బలి

తెలుగు: ప్రథమబహుమతి రూ.100 వినవా-శ్రీ రామచంద్రరావు ఉపాధ్యాయుడు. బి ఆర్ ఎం ఎస్. హైస్కూల్, పాతశాల, పాలకొల్లు పశ్చిమ గోదావరిజిల్లా ద్వితీయ బహుమతి; రూ.50 పొదుపు-శ్రీదూపాటి సూర్యనారాయణ, ప్రభుత్వకన్యకాపాఠశాల, కైనిస్టాన్‌పురం, హైదరాబాద్-20. తృతీయ బహుమతి రు.25 ప్రగతి-శ్రీ చెరుకుమిల్లి శాస్త్రిరావు, 1-8-95 చిక్కడపల్లి, హైదరాబాదు-20

ఉర్దు: ప్రథమ బహుమతి మొత్తమే రు-100 వచ్చు శ్రీ చెరుకుమిల్లి శాస్త్రిరావు.

శాంతి, ఏప్రిల్ 9

ఇక్కడికి 100మైళ్లు ఆగ్నేయము గా ఉన్న ఖుల్నాలో కలరా వ్యాధి వ్యాపించి 80 మందికి సోకగా 18 మంది చనిపోయారు. క్రిందటి మాసంలో కలరా 120 మందికి సోకింది, 28 మంది చనిపోయారు తెలిస్తోంది. జిల్లాలో మళ్ళా దీనివల్ల 80 మంది చనిపోయారని గత డిసెంబర్‌లో ఈవ్యాధి ప్రారంభమైందని తెలుపబడుతున్నది.

కలరా మళ్ళా చిన్నాభిన్నాల వల్ల దాదాపు వెయ్యిమంది చనిపోయినట్లు అధికార వర్గాలవారు అంచనా వేస్తున్నారు.

వెటరినరీ కాంపౌండర్ల 1966-67 కోర్సు ప్రారంభం

1. ఈ శాఖలో నేరుగా రిక్రూటి మెంట్ ద్వారా కోర్సు విజయవంతంగా పూర్తిచేసిన వారి నియామకమునకు డిస్ట్రిక్టు హెడ్ క్వార్టర్స్ వెటరినరీ ఆస్పత్రులలో వెటరినరీ కాంపౌండర్ల కోర్సు నిర్వహించుటలో ప్రవేశమునకు దిగువనుదాహరించిన నిబంధనల పూర్తిచేయగలిగినట్టి దిగువ జిల్లాలలో నివసించునట్టి వారినుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

విద్యాయోగ్యతలు: గుర్తింపబడిన సంస్థనుండి IV ఫారం పరీక్ష లేక సమానమైన పరీక్ష ప్యాసయి వుండవలెను ఉన్నత యోగ్యతలుగల వారికి ప్రాముఖ్యం.

వయస్సు: కేంద్రంలో కోర్సు ప్రారంభించు తేదీకి 17 నుండి 22 సం॥ మధ్య వయస్సు. షెడ్యూల్డు జాతులు, షెడ్యూల్డు తరగతుల నుండి వచ్చే అభ్యర్థులకు 5 సం॥ వయోపరిమితి సడలింపగలదు.

స్టైపండ్: అభ్యర్థులకు ఆర్థికసహాయం చేయబడదు మరియు తమ స్వంతఖర్చు పైన ప్రయోగాత్మకమైన శిక్షణకు అధ్యయన యాత్రకు వెళ్ళవలసి వుండును.

కోర్సు కాలం: 6 మాసములు

పరీక్ష & నియామకం సౌకర్యములు

కోర్సు చివరలో పరీక్షరాసి ఎవరయితే విజయవంతంగా కోర్సు ముగించెదరో వారిని వేరుగా రిక్రూటి మెంటుద్వారా యీశాఖలో వెటరినరీ కాంపౌండర్‌గా నియమించబడును నియామకం గ్యారంటీలేదు.

దరఖాస్తులు: ఉద్దేశ్యం గల అభ్యర్థులు ఉచితంగా దరఖాస్తు ఫారం తీసుకొని పూరించి. డిస్ట్రిక్టు వెటరినరీ ఆఫీసర్‌కు 25-4-66 లోపు అందునట్లుగా పంపవలెను.

ఆంధ్రా	తెలంగాణ
శ్రీకాకుళం	ఆదిలాబాద్
(పశ్చిమ గోదావరి పశ్చిమం)	మహబూబ్‌నగర్
నరసరావుపేట	ఖమ్మం
కడప	వరంగల్
అనంతపూర్ చిత్తూర్	మెదక్

(సం) సి. కృష్ణారావు

డైరెక్టర్

ప్రతిరాష్ట్రంలో కేంద్ర విత్తనాల క్షేత్రం

కేంద్రాహారమంత్రి ప్రతిపాదనకు ముఖ్యమంత్రులందరి హర్షం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

వాళ్లో ప్రణాళికలో దేశంలో ఆహారధాన్యోత్పత్తిని అధికం చేయాలన్న కేంద్రప్రభుత్వ విశిష్టవిధానాన్ని నేడు రాష్ట్రముఖ్యమంత్రులు, ఆహార శాఖా మంత్రులు బలపరిచారు-నేటి చర్చలు రాత్రగంటలు సాగాయి: రేపు ఈచర్చలు తిరిగి కొనసాగిస్తారు. ఆశించిన ఫలితాలు సాధించాలంటే అధికరాబడిని విత్తనాలు వాడవలసినదని అందుకు అనువైన పథకం అమలు జరపాలనీ ముఖ్యమంత్రు లందరూ పేర్కొన్నారు-

చాలా రాష్ట్రాలకు అవసరమైనంతగా రసాయనిక ఎరువులు లభించడం లేదని చర్చల్లో తేలింది-సోపలిజాతుండని ఉడనీగాక ఫెర్టిలైజర్ల సప్లయి ముఖ్యమని ఇందుకు రాజీమార్గం లేదనీ ఒక ముఖ్యమంత్రి వక్కాణించినట్లు తెలుస్తున్నది-అధికరాబడిని విత్తనాల సప్లయి కార్యక్రమంలో అభివృద్ధికరముగా తయారు చేయబడిన దేశవాళీ విత్తనాలనుకూడా కొన్నిటిని చేర్చాలని మద్రాసు, బిహార్ ముఖ్యమంత్రులన్నారు.

సమకాలీనోద్యమం అలహేతుకముగా తీసుకోట్ల వ్యవసాయ పరపతిశాఖల్లో రేపన్లు ఏర్పాటు కావాలన్న ప్రతిపాదన బలపరచబడింది గొట్టపు బావుల కార్యక్రమానికి కేంద్ర సహాయాన్ని మధ్యప్రదేశ్ కోరింది.

ప్రతి రాష్ట్రంలోను విస్తృతమైన కేంద్ర విత్తనాల క్షేత్రం ఏర్పాటవుతుందని ఆహారమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం ముఖ్యమంత్రులకు నేడుతెలిపారు ప్రతివారూ ఈ సూచనను హర్షించారు.

ఆహారరంగంలో కేంద్రం కాదగ్గ ఎంతటిదో, ఎట్టిలో రాష్ట్రాల కాదగ్గ లేమిటో స్పష్టంగా తేల్చి చెప్పాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మరొకందరుకోరారు. తగుపోత్సాహం, ఆర్థిక సహాయం ఇచ్చి మేము ఏమిచేయాలో చెప్పండి, ఫలితాలు అందజేస్తాంఅని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

నేటిచర్చల్లో ఆంధ్రప్రదేశ్, యు పి. ఒరిస్సా, గుజరాత్, మద్రాసు, మహారాష్ట్ర ముఖ్య మంత్రులు, అస్సాం. జమ్ము-కాశ్మీర్, మధ్యప్రదేశ్ ఆహార మంత్రులు పాల్గొన్నారు.

బ్రిటన్‌కు సర్వాధికారాలు దత్తం

రొడీషియా వ్యవహారంపై భద్రతా సంఘంలో ఆఫ్రికా రాజ్యాల అభ్యర్థన

న్యూయార్క్, ఏప్రిల్ 9

రొడీషియాలో శ్వేతజాతిమైనారిటి ప్రభుత్వాన్ని కూలదోసేందుకు అవసరమైతే సాయుధ బలప్రయోగానికయినా పూనుకొనేందుకు బ్రిటన్‌కు అధికారాలు దత్తం చేయాల్సిందిగా భద్రతా సంఘంలోని మూడు ఆఫ్రికన్ రాజ్యాలప్రతినిధులు నేడుకోరారు.

ఆఫ్రికా నాయకుడు సంత్‌ఫతేసింగ్ అనుయాయులు ఉత్తంసింగ్‌దుగ్గల్ (ఎం పి.) లక్ష్మణ్‌సింగ్‌గిల్ (ఎం.ఎల్.ఏ.) కూడా నేడు కాంగ్రెసు అధ్యక్షుని కలిశారు స్వల్పమైన సరిహద్దు పర్దుపాట్లతో ఇప్పటి పంజాబీ ప్రాంతం నుండే పంజాబీసుబా ఏర్పాటు జరగాలని వారుకోరినట్లు తెలుస్తున్నది. కొత్త రాష్ట్రాల నిర్మాణానికి సంబంధించినబిల్లు ఆమోదించబడాలని పంజాబ్ శాసనసభ సమావేశం జరగాలనికూడా వారు కోరారట.

1000 మంది బలి

శాంతి, ఏప్రిల్ 9

ఇక్కడికి 100మైళ్లు ఆగ్నేయము గా ఉన్న ఖుల్నాలో కలరా వ్యాధి వ్యాపించి 80 మందికి సోకగా 18 మంది చనిపోయారు. క్రిందటి మాసంలో కలరా 120 మందికి సోకింది, 28 మంది చనిపోయారు తెలిస్తోంది. జిల్లాలో మళ్ళా దీనివల్ల 80 మంది చనిపోయారని గత డిసెంబర్‌లో ఈవ్యాధి ప్రారంభమైందని తెలుపబడుతున్నది.

కలరా మళ్ళా చిన్నాభిన్నాల వల్ల దాదాపు వెయ్యిమంది చనిపోయినట్లు అధికార వర్గాలవారు అంచనా వేస్తున్నారు.

వివాహములకు క్రొత్త సరుకులు

N.N CLOTH MERCHANT

నలకంఠం నర్సములు

బట్టల దుకాణం

ESTD. 1914

సుల్తాన్ బజార్, హైద్రాబాద్. ఫోన్: 41907

9వ సంయుక్త వారం

అద్భుత సాహస కృత్యాలుగల చిత్రం

దర్శన్స్:

ఏ రాత్ ఫిర్ న ఆయేగి

(ప్రయోజనులకు మాత్రమే)

శా॥ పృథ్వీరాజ్, పద్మినీటాగూర్ శైలేష్ కుమార్, ముంతాజ్, మధుమతి, హెలెన్.

దర్శకత్వం: బిమల్ సంగీతం: ఒ.పి.నయ్యర్

ఆషా-హైదరాబాద్

రోజు 3 ఆటలు: 3-30, 6-30 9-30

-ఆగస్ట్ పిక్చర్స్ రిలీజ్

లేవ సంయుక్త వారం

మాతృదేశ దాసత్వపు మించిన త్యాగం జాతీయ స్వాతంత్ర్యంలో అమరుల జీవిత గాథా చిత్రం

మనోజ్ కుమార్ సమర్పించు:

షహీద్

శా॥ మనోజ్ కుమార్, కామినీ కౌశల్, కరూపలీ, ప్రాణ్.

రాయల్ - హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

మరియు తిరందాజ్ - గుల్బర్గా

మెజిస్టిక్ - జాల్నా

-శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్

రేపటినుండి గురువారం వరకు

ప్రతిరోజు ఉ॥ 11.30కు ఆట:

రాజు పేద

శా॥ ఎన్ టి రామారావు, రేలంగి, రంగారావు, లక్ష్మీరాజ్యం, ఆర్. నాగేశ్వరరావు.

కమల్ - హైదరాబాద్

డా॥ అంబేద్కర్ స్మారకార్థం తపాలా బిళ్ళ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 9

స్వర్గీయ డా॥ బి ఆర్. అంబేద్కర్ స్మారకార్థం తపాలాశాఖవారు ఏప్రిల్ 14వ 16వ పైసల తపాలాబిళ్లను విడుదల చేయనున్నారు

ఈ ప్రత్యేక తపాలా బిళ్లపై డా॥ అంబేద్కర్ చిత్రము ఉంటుంది.

బాంధ్రి పరాభవ సం॥

చైత్రి కృష్ణ పంచమి

ఉ 8 19 జ్యేష్ఠ వ 8-2

రాహు 11-29 మొ: 1-30 వరకు

(శాలివాహనశకము: 21-1-1888)

10-4-1966 ఆదివారము

బాంధ్ర పరాభవ సం॥

చైత్రి కృష్ణ షష్ఠి

ఉ 8-51 మూల సా 4-24

వర్జ 2-48 మొ: 4-24 వరకు

పునః రాహు 2-48 మొ: 4-32వరకు

(శాలివాహనశకము: 21-1-1888)

11-4-1966 సోమవారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

10 ఏప్రిల్ 1966 ఆదివారం

నాగవిద్రోహులతో చర్చలు

—(o)—

భారత ప్రభుత్వ ప్రతినిధి వర్గముతో నాగ సమస్య పరిష్కారమును గురించి చర్చలు జరుపడానికి తిరిగి నాగ విద్రోహులు ప్రతినిధివర్గము ఢిల్లీకి వచ్చినది. భారత ప్రభుత్వ ప్రతినిధి వర్గము, నాగ విద్రోహుల ప్రతినిధులకు మధ్య యీసారి చర్చలు మూడురోజులపాటు జరుగగలవని తెలియుచున్నది. నాగభూమి సమస్యను గూర్చి చర్చలు జరుపడానికి వచ్చిన నాగవిద్రోహుల ప్రతినిధివర్గము ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధిని గూడ కలుసుకొని సంభాషించగలదని తెలియుచున్నది. ఇంతకు ముందు గూడ ఒకసారి నాగ విద్రోహుల ప్రతినిధివర్గము ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరా గాంధితో చర్చలు జరిపి సంతృప్తిని ప్రకటించినది ప్రభుత్వ ప్రతినిధి వర్గముతో నాగవిద్రోహుల ప్రతినిధులు జరుపనున్న చర్చలలో శాంతి సంఘము సభ్యులు శ్రీ బాలిహో, రెవరెండ్ మైకెల్ స్కాట్ గూడ పాల్గొనుచున్నారు.

శాంతియుతమైన పద్ధతులలో చర్చలు, సంప్రదింపులు జరిపి నాగభూమి ప్రజల సమస్యలను పరిష్కరించవలెనన్నది భారత ప్రభుత్వపు దృఢమైన అభిప్రాయము. ఈ అభిప్రాయాన్ని భారతదేశములోని అన్ని వర్గాల ప్రజలు బలపరచుచున్నారనడములో యెంత మాత్రము సందేహము లేదు. అయితే యీ చర్చలు యెంత కాలము కొనసాగడము? మూర్ఖమైన, మొండివైఖరిని అవలంబించుచున్న నాగవిద్రోహులతో నిరవధికముగా నిష్ఫలమైన చర్చలు కొనసాగించడము వలన ప్రయోజనము లేదు; యీ భావము యిటీవల పార్లమెంటులో గూడ ప్రతిధ్వనించినది; నాగ భూమి సమస్య పరిష్కారాన్ని గూర్చి నిరవధికముగా చర్చలు కొనసాగించడము సాధ్యము కాదని భారత ప్రభుత్వము స్తుతము ఢిల్లీలో ఉన్న నాగవిద్రోహుల ప్రతినిధివర్గానికి స్పష్టము చేయగలదని, భారతదేశపు అంతర్భాగముగానే నాగప్రజలకు భద్రమైన కలదను నిశ్చితాభిప్రాయాన్ని గూడ భారత ప్రభుత్వము ప్రస్తుత చర్చలలో పునరుద్ఘాటించగలదని పత్రికా వార్తలు తెలుపుచున్నవి. ఈ రెండు విషయాలను స్పష్టీకరించడములో భారత ప్రభుత్వము యిక యెంతమాత్రము ఆలస్యము చేయరాదు.

నాగభూమి భారతదేశము లోని అంతర్భాగము అను సత్యము చెరుగరానిది. యీ విషయములో భారత ప్రభుత్వము యే మాత్రము రాజీ పడరాని కి అంగీకరించలేదు; శాంతిసంఘము ప్రతిపాదనలలో గూడ యిదే ముఖ్యమైన అంశము. నాగవిద్రోహులు యిప్పటివరకు యీ అంశానికి తమ అంగీకారాన్ని తెలుపలేదు. ఈ అంశానికి అంగీకారము తెలుపడములో నాగవిద్రోహులు ఉద్దేశ్య పూర్వకముగా చేయుచున్న ఆలస్యము సహించరానిది. నాగభూమి భారతదేశములోని అంతర్భాగమను అంశాన్ని మొట్టమొదట నాగవిద్రోహులు అంగీకరించవలసి యుండును; ఆ తరువాతనే యితర సమస్యల పరిష్కారము సాధ్యము కాగలదు. శ్రీ జయప్రకాశ్ నారాయణ స్థానములో ఒక విదేశీయుని శాంతి సంఘములో సభ్యునిగా చేయవలెనని పాగవిద్రోహులు జరుపుచున్న కుట్రను గూడ భారత ప్రభుత్వము భగ్నము చేయవలసి యుండును. నాగవిద్రోహులతో గట్టిగా వ్యవహరించినప్పుడే మిజో తదితర సమస్యలు సవ్యముగా పరిష్కారము కాగలవు.

జోడ్రెల్ బ్యాంక్‌ను భారతీయ పత్రికా రచయితలు చూచారు

మాన్‌చెస్టర్, ఏప్రిల్ 9

మాన్‌చెస్టరు చేరువలోనిజోడ్రెల్ బ్యాంకు రేడియో అస్ట్రానమీ పరిశోధనాలయంలోని టెలిస్కోపును నలుగురు భారతీయ పత్రికా రచయితలు చూచారు. ప్రపంచమంతటిలోనూ సంచార రేడియో టెలిస్కోపులలో ఇదే పెద్దది. కామన్ వెల్త్ వ్యవహారాల శాఖ ఏర్పాటు చేసిన పర్యటనలో నున్న నలుగురు భారతీయ పత్రికా రచయితల పేర్లు బొంబాయి, "ది టైమ్స్ ఆఫ్ ఇండియా" ప్రతినిధి శ్రీ బి శేషగిరి రావు, కలకత్తా, "ది స్టేట్స్‌మన్" ప్రతినిధి శ్రీ యస్. కె. కిర్తి మ్యాథిల్, ప్రెస్ ట్రస్టు ఆఫ్ ఇండియా ప్రతినిధి శ్రీ యస్. భట్నాగర్, బెంగుళూరు, "డెక్కన్ హెరాల్డు" ప్రతినిధి శ్రీ కె. బి. బాలకృష్ణ. సోవియటు రష్యా ఇటీవల చంద్రగోళంలోకి పంపిన రాకెట్ బొమ్మలను ఈ టెలిస్కోపు సమోదు చేసిన పద్ధతిని పరిశోధనాలయము కంట్రోలు గదిలో ఈ పత్రికా రచయితలు తెలుసుకున్నారు.

విజయవాడలో కవితాగోష్ఠి

విజయవాడ, ఏప్రిల్ 9

వారంవారం విశాలాంధ్ర ప్రచురణాలయం మేడమీద జరుగుచున్న సాహిత్య గోష్ఠులలో శనివారం, ఏప్రియల్ రెండవ తేదీ సుప్రసిద్ధ అభ్యుదయ కవి శ్రీ గజ్జల మల్లారెడ్డిగారి కవితాగోష్ఠి జరిగింది.

కవితాగోష్ఠికి పెద్దసంఖ్యలో సాహితీ పరులు, సాహిత్య ప్రియులు హాజరు అయ్యారు. విశాలాంధ్ర ప్రచురణాలయం సంపాదకులు శ్రీ నిడమర్తి మాధవేశ్వరరావు శ్రీ మల్లారెడ్డిని పరిచయం చేస్తూ "అభ్యుదయ కవులు జాతీయాంతర్జాతీయములు ఉద్యమములైన సామాజిక సమస్యలపై కవిత్వం వ్రాస్తారని ఒక ఆరోపణ వుంది. శ్రీ మల్లారెడ్డి అలాటి జాతీయాంతర్జాతీయ సమస్యల మీద కూడ చాలా చాలా సరళమైన కవిత్వం వ్రాశారు.

సాంప్రదాయబద్ధమైన కవిత్వము మీద తిరుగుబాటే అయినా యిది సాంప్రదాయగౌరవం సంతరించుకున్న కవిత్వమే" అన్నారు. మల్లారెడ్డి కవిత్వంలోని ప్రధాన రసం విషాద మనీ అని శ్రీ శ్రీ; "మంటల కవిత్వం" అని శ్రీ కొడవటిగంటి కుటుంబరావు "ఇవి గేయాలా? యమునికోరదాలు; అని శ్రీపాద గోపాలకృష్ణమూర్తి" "పదవులు అవినీతి, తీరికలోని అవసవ్య పోకడలనూ గేయాలకత్తుల బారిలో వేసి చీకి వధ చేశారు మల్లారెడ్డి" అని ఆంధ్ర ప్రభ; అతకరాలకు లోగడ ఆవేశం వరవళ్ళు తొక్కుతోంది" అని ఆంధ్ర పత్రిక; యిచ్చిన నిరర్థచవాలను పేర్కొన్న, శ్రీ శ్రీ బహిరంగ లేఖలోనుండి శ్రీ రామల్లు రామచంద్రారెడ్డిగారి పరిచయ వాక్యాల నుండి కొన్ని భాగాలనువిని వించారు.

శ్రీ మల్లారెడ్డి ప్రథమములో ప్రజలు గురి అవుతున్న అన్యాయాలు అక్రమాలను చూచినప్పుడు తనకెలా కవితావేశం కలిగినది వివరించి తదుపరి భారత - పాక్ సంఘర్షణపై రచించిన "నరికిణ" అన్న గేయంతో ప్రారంభించి, నేటి సామాజిక, రాజకీయ జీవితాన్ని కలుషిత మొనర్చుతున్న పక్షి ధోరణులను వ్యంగ్యాత్మకంగా నిశితంగా ఖండించే అనేక గేయాలను చదివి వినిపించి, వ్యాఖ్యానించి సదస్సును ముగ్ధులను చేశారు.

అంతములో శ్రీ ఉమా రాజేశ్వరరావు గత ఎనిమిది దశాబ్దాలుగా జరిగిన మహాకావ్య గోష్ఠుల వివరాలను తెలిపి, యిదివరకు వారం వారం జరిగే కార్యక్రమాలలో సాహితీ పరులు, సాహిత్యప్రియులు విరివిగా పాల్గొనమని కోరి, కవితాగోష్ఠి సభ్యులకు తుందన సమర్పణ చేశారు.

ఇండోనేషియాలో కమ్యూనిస్టు పార్లమెంటు సభ్యుల బర్తరఫ్

జకార్తా, ఏప్రిల్ 9

ఇండోనేషియన్ పార్లమెంటులోని కమ్యూనిస్టు సభ్యులను, కమ్యూనిస్టులను బలపర్చే సంస్థల ప్రతినిధులను బర్తరఫ్ చేస్తూ అజ్ఞలు జారీ చేయబడినాయి.

ఈ బర్తరఫ్ వల్ల పార్లమెంటులో సభ్యుల సంఖ్య 298 నుండి 286 కు తగ్గిపోతుంది.

గత ఫిబ్రవరిలో ఇండోనేషియన్ కమ్యూనిస్టుపార్టీ నిషేధాన్ని ప్రెసిడెంట్ సుకర్నో ఆమోదించిన తర్వాత కమ్యూనిస్టు దేశాలకు అవలకు వున్న 80 లక్షల సభ్యులు గల ఇండోనేషియా కమ్యూనిస్టు పార్టీ ఛిన్నాభిన్నమయి పోయింది.

కాగా ప్రభుత్వం ఇండోనేషియా పట్ల తన నిరసన వైఖరిని మార్చుకొనని పక్షంలో ఇండోనేషియాలోని చైనీయుల ఆస్తులను స్వాధీనం చేసుకొంటామని ఇండోనేషియన్ విద్యార్థి సంఘం హెచ్చరించినదని ఆంటారా వార్తా సంస్థ ప్రకటించింది.

దేశంలో పారిశ్రామిక శాంతి

ఇటీవలి కాలంలో చెడుతున్న సూచనలున్నట్లు ప్రభుత్వ రిపోర్టులో వివరణ

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 9

రెండవ పంచవర్ష ప్రణాళికా కాలములో సంవత్సరములో కంటే, 3వ పంచవర్ష ప్రణాళికా కాలములో పని రోజుల నష్టము తక్కువని అంచనా వేయబడింది.

కార్మిక - ఉపాధి సౌకర్యాల నిర్వహణ రిపోర్టులో ఈవిషయము ప్రస్తావించబడింది. మూడవ ప్రణాళికలో కార్మిక, ఉపాధి విషయాలలో అనుసరించవలసిన విధానాలే ప్రణాళిక కాలములో కూడా అనుసరించబడినవని వివరించబడింది.

ఉత్పత్తి పెరిగేందుకు కార్మికులకి ప్రోత్సాహకరంగా ఉండే విధానాలు అవలంబించబడతాయి

కేంద్ర సంఘాల పరిధిలో పారిశ్రామిక వివాద పరిస్థితి చాలా మెరుగైనట్లు రిపోర్టులో పేర్కొనబడింది. కాని ఈమధ్య పారిశ్రామిక సంబంధాలు విషమించిన సూచనలు కనబడుతున్నట్లు రిపోర్టు పేర్కొన్నది

విదేశీ నూనె కంపెనీలలో పనిచేసే భారత ఉద్యోగులు

ఉద్యోగ భద్రత కల్పించాలని కంపెనీ యజమానులకు మంత్రి శ్రీ అలగేశన్ హితవు

కొత్తఢిల్లీ, ఏప్రిల్ 9

భారతీయ ఉద్యోగులు పని చేసే విదేశీ నూనెకంపెనీల చట్టము భారత ప్రభుత్వముతో చేసుకొన్న ఒప్పందము ప్రకారము వారికి తగు ఉద్యోగ భద్రత కల్పించాలని పెట్రోలియం-రసాయనాల మంత్రి ఆ కంపెనీలకు విజ్ఞప్తి చేసినట్లు పెట్రోలియం, రసాయనాల మంత్రి శ్రీ అలగేశన్ లోక సభలో చెప్పారు.

ఎన్నో ఆశలు పెట్టుకుని విదేశీ కంపెనీలలో చేరే భారత యువకులకు అశాభంగము కలిగి చవద్దని మీరు హితవు చెప్పారు.

ఒక విదేశీ ఆయిలు కంపెనీ పర్వర చిన ప్రదర్శనకు ప్రారంభోత్సవము జరుపుతూ మంత్రి శ్రీ అలగేశన్ ఈ విషయాన్ని చెప్పారు.

ఈ కంపెనీలతో చేసుకొన్న ఒప్పందాన్ని భారత ప్రభుత్వము అమలు జరుపుతున్నట్లే కంపెనీలు కూడా అమలు జరుపాలన్నారు.

విద్యార్థులచేతులలో టూస్టు బస్సు

పరశురామప్రతి

పటమటవద్ద బస్సుకింద ఒక విద్యార్థి మరణం

విజయవాడ ఏప్రిల్ 9

నిన్న సాయంత్రం ఇక్కడ పటమట వద్ద బస్సుప్రమాదంలో ఒక విద్యార్థి చనిపోగానే తోటివిద్యార్థులు ఆగ్రహావేశంతో ఆ టూరిస్టు బస్సుకు నిప్పు అంటించారు.

18సంవత్సరముల విద్యార్థి బస్సు కిందికి రాగానే వెంటనే అక్కడే మరణించాడు. విద్యార్థులుపోలీసులకు ఫోనుచేసి ఆలస్యమైందనే కోపముతో బస్సును పరశురామప్రతి చేశారు. అగ్నినిర్వాపక శకటాలు వచ్చినా వాటిని అగ్నిని ఆర్పకుండా దూరంగానే ఆట కాయించి పెట్టారు.

ఈ బస్సు దగ్గర్లోనే వర్క్‌షాప్‌లో మరమ్మతులు జరిగిన తర్వాత ఒకసారి నడిపించి చూద్దామని డ్రైవర్ రోడ్డు పైకి తీసుకువచ్చాడు. దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగి ఘోరానికి దారితీసింది.

తర్వాత పోలీసు సూపరింటెండెంటు డ్రైవరును, మెకానిక్‌ను అరెస్టు చేశారు.

క్రమశిక్షణ చర్యలపై అపీళ్ళ విచారణ కమిటీ

హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ నిర్ణయం

హైదరాబాదు, ఏప్రిల్ 9

నిన్న జరిగిన హైదరాబాదు పురపాలక సంఘ సమావేశంలో 'క్రమశిక్షణ చర్యలపై అపీళ్ళ విచారణ సంఘం' అనే కమిటీని నియమించాలని నిర్ణయించారు. కార్పొరేషన్ సిబ్బంది సమస్యలపై కమిషనర్, స్థాయీ సంఘం తీసుకొనే నిర్ణయాలపై వచ్చే అపీళ్ళను పరిశీలించడానికి పై సంఘం ఏర్పాటు చేయబడుతుంది.

ఈ కమిటీ నియమాకం అవసరం లేదని, నిర్ణయంపట్ల తమ వ్యతిరేకతను తెలియజేస్తూ ప్రతిపక్ష సభ్యులు సమావేశంనుండి వాకౌట్ చేశారు.

ఉల్లాస్‌పూర్‌లో పోలీసులకు-నిర్వాసితులకు మధ్య ఘర్షణ

పోలీసులకు, ప్రదర్శకులకు తీవ్ర గాయాలు

బొంబాయి, ఏప్రిల్ 9

బొంబాయికి 80 మైళ్ళ దూరాన వున్న ఉల్లాస్‌నగర్‌లో వుంటున్న నిర్వాసితులు గత రాత్రి పోలీసులపై దాడిచేసినందువల్ల నేటి ఉదయంనుండి అక్కడ నిషేధాజ్ఞలు జారీచేయబడినాయి.

ఈ నిర్వాసితులు సమ్మెచేసి గత రాత్రి ఒకపెద్దసంగతిలో తమ వాయిదాలు తీర్చేపూరితమైన ఉపన్యాసాలు విన్న తర్వాత దగ్గర్లో నివసిస్తున్న పహారా పోలీసు స్టేషన్‌పై మూకుమ్మడిగా దాడిచేసి రాళ్ళు విసిరారు ఫలితంగా 17 మంది పోలీసులు, ఇద్దరు సబ్ ఇన్‌స్పెక్టర్‌లు, ఒక డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటుకు తీవ్రంగా గాయాలు తగిలాయి.

పోలీసులు అప్పుడు అక్కడి అయుధాగారాన్ని లూటీచేయాలని ప్రయత్నించిన మూకపై బాష్పవాయువును ప్రయోగించారు ఆ తర్వాత లాఠీ ఛార్జీ కూడా చేశారు మొత్తం 14 మంది వ్యక్తులు గాయపడ్డారు.

ఈ సమ్మెను నిర్వహిస్తున్న 9మంది చర్చా సంఘంలోని 5 గురిని పోలీసులు అరెస్టు చేశారు.

నేపాల్ ప్రాంతంలో మంత్రి సైనికులకు భూములు

మీరట్, ఏప్రిల్ 9

మాజీ సైనికులకు నేపాల్ ప్రాంతములో భూములు కేటాయించుతూ ఆర్మీ హెడ్ క్వార్టర్సు చేసిన ప్రకటనకు ఇంతవరకూ ఎవరూ ముందుకు రాలేదని, మీరట్‌జిల్లా మాజీ సైనికుల పునఃసమాగమ సందర్భము గా సర్వసేనాని జనరల్ చౌధరి చెప్పడం వారు మాజీ సైనికులకు పునరావాసము కల్పించేదుకుగాను భూములు కేటాయించవలసిందిగా కొన్ని కొని రాష్ట్ర ప్రభుత్వాలను కోరటము జరిగిందని ఆయన తెలియపర్చాడు.

నగరంలో నేడు

నేటి సాయంకాలము ఆరు గంటలకు ఆంధ్ర సాహిత్య పరిషత్తు ప్రాంగణాలలో ప్రసన్న వార్షికోత్సవ సభ జరుగును. ఆచార్య శ్రీ మాడిపూడి వెంకటరంగయ్య ప్రసంగిస్తారు.

శత్రు చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒక వేళ మీరు చిన్న తనములో తెడుగా తిరిగినను, లేక వయస్సు చాటిన కారణముగా, బలహీనతగాను మరియు అనేక విధములుగా పౌష్టికరమైన మందులను తీసుకొనుట వలన రోగము వయము కాక విసుగు చెందిన యెడల ఈ దినమే ప్రఖ్యాతి గాంచిన

డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిస్టర్డు) సెక్స్ స్పెషలిస్టు చాల విధములైన గుప్తరోగము లను నయముచేసిన వారినికలిసికొని పోగొట్టుకొన్న శక్తిని, ఆరోగ్యమును, యౌవనమును, మరల 24 గంటలలో పొంది తమ జీవితమును, సుఖవంతము చేసుకొనుడు.

నరముల యొక్క బలహీనతకు మందులవలనే కాక, విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడ కాగుచేయబడును. దీని వలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము.... ఉ॥ 8 గం॥ నుండి 1 గం. సా॥ 4 గం॥ నుండి 9-30 గం॥

రాయ్ మెడికల్ హాల్

1వ అంతస్తు సెంట్ మేరీస్ రోడ్, మనోహర్ టాకీసు సమీపమున

సికింద్రాబాద్.



తెల్లటి డెట్ మాత్రమే మీ బట్టలను ఎంతో మెరిసే తెల్లగాను, మచ్చలు లేకుండాను శుభ్రముగా పుటుకును.

అదనిక డెట్ మాత్రమే...నురయాసముగా, మీ బట్టలు మన్నిక పోగొట్టకుండా అల్లాగ చేయును. తెల్లటి బట్టలు, సూటులు, నైలాన్‌లు, చేనేతలు, రయాన్‌లు...అదనిక తెల్లటి డెట్ వాటిని సులభముగా, మరకలేకుండా, మచ్చలు లేకుండా పుటుకును

ఒక అరబిల్లీడు నీళ్లకు రెండు లేక మూడు టేబుల్ స్పూన్ డెట్ మాత్రమే చాలును.

మన్సిక్ అండ్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి

కౌలుదారులచే భూస్వాములు భూములు కొనుగోలు

ఆర్థిక పరిస్థితులు సక్రమంగాలేక కొనలేక పోతున్నట్లు వెల్లడి

హైదరాబాదు, ఏప్రిల్ 9

కౌలుదారులకు ఆర్థిక సోమక లేక పోవటం, ప్రభుత్వ సహాయం విరికి తగినంత లభించక పోవటం, భూస్వామికి కౌలుదారుకు అన్ని సందర్భాలలోనూ తీవ్ర వైరుధ్యంలేకపోవటం చేత కౌలుదారులకు చట్ట ప్రకారంతమకు రావాలన్న కౌలుభూములను కొనలేక పోతున్నట్లు వెల్లడయింది.

1950 వ సంవత్సరపు హైదరాబాదు కౌలుదారీ చట్టంలోని 80-ఇ సెక్షను అమలు జరుగుతున్న వైనాన్ని పరిశీలించగా ఈ సత్యం బయటపడింది.

ఈ సెక్షను ప్రకారం తాను కౌలుకు చేస్తున్న భూస్వామిని సరసమైన వెలయిచ్చి కొనవచ్చు ఈవెల మార్కెట్ వెలలో 40 శాతం మాత్రమే వుంటుంది పైగా ఖరీదును ఎనిమిది సంవత్సరాల కాలంలో 16 వాయిదాలమీద భూస్వామికి చెల్లించవచ్చు కౌలుదారు తాను చేస్తున్న భూమిని విధిగా కొనాలి అని ప్రభుత్వం ఈ పట్టాన్ని సవరించి ది.

భూమిని కొనగల ఆర్థిక స్థోమత కౌలుదారుకు ఉండదు గనుక, కొనుగోలు పొమ్మనుకు ప్రభుత్వమే భూస్వామికి బాండ్సు రూపంలో హామీ ఇస్తే బాగుంటుందని ప్రణాళికా సంఘం సూచించింది. ఈ సూచనను అప్పటి హైదరాబాదు ప్రభుత్వం నిరాకరించింది.

గ్రామీణ జీవితంలో భూమిఅత్యంత ప్రయత్నమైన సొమ్ముగా పరిగణించబడుతున్నది, కౌలుదారు జీవనాధారం కావటమేకాక, వ్యవహార జ్ఞానం కూడా లోపించటం చేత, చట్టపు ప్రయోజనాన్ని అనుభవించే శక్తి లేకున్నది.

ఉండిస్తుల దృష్ట్యా, కౌలుదారీ విధానాన్ని ఇలాగే కొనసాగనిచ్చి, కౌలురేట్లు తగ్గింపునూ కౌలుదారీ భద్రత వంటి విషయాలు యెడల శ్రద్ధ తీసికొంటే బాగుంటుంది. పరిశీలకులు భావించారు.

-o-

ఖగోళ పరిశీలనకు అమెరికా అంతరిక్షనౌక

నిన్న ప్రయోగించబడినట్లు వెల్లడి

కేప్‌కెన్నెడి, ఏప్రిల్ 9

ఖగోళ పరిశీలనకువీలుగా చేసే పరిశోధనలలో అమెరికా ఆర్బిటింగ్ స్టేషను నిన్న ప్రయోగించబడినట్లు వెల్లడి అయింది. దీని బరువు 8 900 పౌనులు.

భూమికి 500 మైళ్ళ ఎత్తున ఉన్న పరిధిలో భూమిచుట్టూ తిరుగుతున్నది.

నక్షత్రాలు, గ్లాక్సీలు, సభోమండలం వాయువులు ఎక్సు కిరణాలు పుట్టుక ఇత్యాది విషయాలు పరిశీలనకు ఈ ప్రయోగము తోడ్పడగలదని అంటున్నారు.

సెంట్రల్ రైల్వే 11వ వార్షికోత్సవ సంచిక

భారతీయ రైల్వే రవాణాలో సెంట్రల్ రైల్వే పరిముఖ పాత్ర

రతన్ లాల్

జనరల్ మేనేజర్ సెంట్రల్ రైల్వే

భారతీయ భూభాగము రైల్వే రవాణాకు ప్రారంభమై ఇప్పటికి 118 సంవత్సరములు పూర్తయినవి. బొంబాయి నుండి థానాదాకగల కొద్దిదూరము 34.80 కిలోమీటర్ల పైన ప్రథమముగా 16-4-1853 న రైలు నడుపుట ప్రారంభించబడింది. అప్పటినుండి ప్రతి సంవత్సరము ఏప్రిల్ 16వ తేదీ రైల్వే తరిగతలో గరుడాయకమై జాతీయోత్సవము జరుపబడుచున్నది. అదే ప్రకారం ఈసంవత్సరం ఇండియాలోని అన్నిరోజల్ రైల్వేలలో రైల్వేవారోత్సవము జరుపబడుచున్నది. 5-11-51 న జి.ఐ.పి. నిజాం స్టేట్, సింధియా స్టేట్, భోపాల్ స్టేట్ రైల్వేల పునర్వ్యవస్థీకరణ జరిగి, ప్రస్తుతము సెంట్రల్ రైల్వే క్రింద నిర్వహించబడుచున్నది. సూటిపరమూడు సంవత్సరాల కాలములో బొంబాయి పట్టుగల ప్రదేశములో ప్రారంభించబడిన యీ అభివృద్ధి క్రమముగా సెంట్రల్ రైల్వేలో 3849 కిలోమీటర్ మార్గ ఏప్రిల్ నుండి దిశాంతరపు పరిధులోని భారతీయ రైల్వేలలో ప్రముఖ స్థానమలంకరించి పురోభివృద్ధి పథములో ముందంజ వేయుచున్నది. ఈ సెంట్రల్ రైల్వే మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఆంధ్ర ప్రదేశ్, ఉత్తరప్రదేశ్, మైసూరు, గుజరాత్, పంజాబ్ రాష్ట్రాలకు సంబంధించి ఆర్థికముగాలేని ఉన్నది. సెంట్రల్ రైల్వేతిరిగిపోవాలా పైపుల్లముల్ల పూర్తి ఇండియన్ రైల్వేలలో ప్రథమమైన స్థానము పొందుచుండినది. బెంగాల్, బిహార్ సెంట్రల్ ఇండియా సెంట్రల్ రాష్ట్రాలకు చేరు ఉమర్ కాలనీల్ మధ్య, దక్షిణ భారతదేశంలో జి.ఐ.పి. రవాణాలోను భోపాల్, ఇండోర్, ఉజ్జయినీ, నాగపూర్, నిజాం స్టేట్ రైల్వేలలోను ప్రయాణీకులకు సౌకర్యములు కలిగించుచున్నది. 1964-65 లో 8610 మిలియన్ మైలు విధముగా ఎక్కువ ప్యాసింజర్ అనగా 8.3 0/0 హెచ్చింపు గత సంవత్సరపు రైళ్ళు నడుపుటకు ప్లాట్‌ఫారం వసతి పరపు కాలములోగల 8514 వాగన్ తిలో తగినంత పురోభివృద్ధి అట్టి అనలోడ్ కంటె 65 వ ఏప్రిల్ నుండి దిశాంతపు ప్లాటుఫారం ఏర్పాట్లు గాడి వాగనుకు ప్రతిరోజు 8880 వాగన్‌లు సరాసరి పెరిగింది. అనగా 9.0 శాతము హెచ్చింపు గలదు.

బొగ్గు రవాణా

బొగ్గురవాణా 1963-64 కు పోల్చి యెడల 1964-65 లో ప్రతిరోజు సరాసరి వ్యాగన్లసంఖ్య 0.7 శాతము పెరిగింది. గతసంవత్సరములో ప్రతిరోజు సరాసరి వాగన్లసంఖ్య 702 వుండగా 19655 ఏప్రిల్ నుండి డిసెంబరు నాలుగు నెలలలో అట్టిసంఖ్య 18.9 శాతము అనగా 8 సంవత్సరాల వాగన్లకు పెరిగినది. 1965-66 లో బొగ్గురవాణాలో 10 మిలియన్ టన్నుల హెచ్చింపుచేయబడినది. 1965-66 లో మొత్తం బొగ్గు రవాణా 7.84 మిలియన్ టన్నులు గలదు. 1965 ఏప్రిల్ నుండి దిశాంతపు 0.61 మిలియన్ టన్నుల హెచ్చింపు రికార్డు అయినది.

ఆహారధాన్యాల రవాణా

ముఖ్యంగా బొంబాయిపోర్టునుండి ఆహారధాన్యాలరవాణాలో ప్రస్తుతం అత్యంత ప్రాధాన్యము వహించినది. సెంట్రల్ రైల్వే ఆదేశ ప్రాంతములో ఆహారధాన్యాల లోడింగ్‌కు వాగన్ల సరఫరా ముఖ్యమయినందున వాటికి పూర్తి సరఫరా చేయబడుచున్నది. 1963-64 లో చేయబడిన 66502 టన్నులు 1964-65 లో 72640 వాగన్లు సరఫరాచేయబడినవి అనగా 9.2 శాతం అభివృద్ధి.

1965-66 లో ఆహార ధాన్యముల వాగన్ల డిమాండు ఎక్కువయినది. 19655 ఏప్రిల్ నుండి దిశాంతరపు 64012 వాగనులు నింపబడినవి అనగా గత సంవత్సరములో చేయబడిన 50689 వాగన్లకు పైగా 26.4 శాతం హెచ్చింపుగలదు.

బాక్స్ వాగన్ల ఉపయోగం

1964-65 లో బాక్స్ వాగన్ల ఉపయోగం అభివృద్ధికయి వ్యాపారంలో నుండి అవసరాలుగలదు. వివిధరకముల రవాణాలో బాక్స్ వాగన్ ఉపయోగ అభివృద్ధికి సంవత్సరము నుండి రవాణా ఏర్పాటుకుగుచున్నది. గత సంవత్సరంలో 12863 వాగన్ల ఉపయోగం దిశే 1964-65 లో 1887 వాగనులు ఉపయోగించబడినవి. బొగ్గుసరఫరాకయి గత సంవత్సరంలో 1216 కు బదులు 1964-65 లో 24587 బాక్స్ వాగనులు ఉపయోగించనయినది.

ప్రయాణీకులరవాణా మరియు సౌకర్యములు

సెంట్రల్ రైల్వే ద్వారా గుడ్స్ రవాణానిర్వహించుటలో విజయము పొందుచున్నట్లే ప్రయాణీకులరవాణా మరియు వారి సౌకర్యముల విషయంలో కూడా తగినంత శ్రద్ధనుపట్టు చూపుచున్నారు. గత సంవత్సరాలలో కంటే అధిక రకాల ఎక్కువ సౌకర్యములు కల్పించబడినవి. వస్తుతం వున్నపోట్టులోనే ఏమీమినవాయింతకు డాబి లైనంతవరకు మెయిల్ ఎక్స్‌ప్రెస్, పాసింజర్ల వేగం అధికం చేయుటకు సంబంధించిన ఏర్పాట్లుఅన్నీ చేయబడినవి మెయిన్ లైనులో 16 మెయిల్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళు 15 ప్యాసింజర్ రైళ్లు. బ్రాంచి లైనులలో 17 రైళ్ళకు 1-10-65 నుండి వేగం అధికం చేయబడినది: వేగమధికం చేయబడిన రోజు 2 నిముషముల నుండి 2 గం. 20 నిముషములవరకు గలదు.

బాక్ ఎక్స్‌ప్రెస్

బాక్ ఎక్స్‌ప్రెస్ వేగం గురించి ప్రత్యేకంగా పేర్కొనవలసియున్నది అగా - ఢిల్లీ లాళలో గంటకు 75 మైళ్ళు (120 కిలో మీటర్ల) వేగముతో రైళ్ళు నడుపుటకు ఒక పయిలట్ పథకం ప్రవేశపెట్టుటకు రైల్వే బోర్డు తీర్మానించింది. దీనికిగాను ప్రాథమిక పనులు అవగా విగ్నలింగ్, ట్రాక్, రోలింగ్ స్టాక్‌లకు అవసరమైనపనులు నిర్వహించుటకు చర్యగయికొనబడుచున్నది. ఈ శాఖలో 1968 అనవరి 1 నుండి బాక్ ఎక్స్‌ప్రెస్ గంటకు 75 మైళ్ళ వేగంతో నడపుటకు ఏర్పాట్లు జరుగుచున్నవి. ఈరుద్ర కాలములో 1-10-65 నుండి గంటకు 65 మైళ్ళ గరిష్ట వేగంతో నడపుటకు ఏర్పాట్లు జరిగినవి.

అదనపు ప్యాసింజర్ ప్లాట్ ఫారములు

ముఖ్యమయిన జంక్షన్ స్టేషనులలో ప్రతిరోజు సరాసరి వాగన్లలోడ్ 8600 రైళ్ళు పరైన అభివృద్ధికై అవసర

తృతీయపంచవర్షప్రణాళికలో సెంట్రల్ రైల్వే

ముందంజ

శ్రీ సి. ఆర్. సులే (చీఫ్ ఇంజినీర్ సెంట్రల్ రైల్వే)

భారతదేశ పురోభివృద్ధి పథంలో వివిధ రవాణా పద్ధతులలో భారతీయ రైల్వేలు అగ్రస్థానం హెచ్చియున్నవి దేశ ఆర్థిక పారిశ్రామిక రంగముల అభివృద్ధికి రైల్వేలు ప్రధాన పాత్ర వహించుచున్నవి. ఈ సందర్భంలో సెంట్రల్ రైల్వే నిర్వహించుచున్న కొన్ని ముఖ్య కార్యక్రమాల పేర్కొనుట సముచితమై యున్నది రైల్వే భయిట్ రవాణా 80 శాతం స్వాధీనపరచుకొని రవాణా 61 శాతం ప్రధానంగా నిర్వహించబడుచున్నది. భారత భూభాగంలో 58,000 కిలోమీటర్ల పొడవుగల రైల్వేలు అక్రమించి సుమారు 12 000 లోకో మోటివ్‌లలో, 82000 కోచింగ్ వాహనములు మరియు 8,45,000 వాగనులు రోజు భయిటు కార్లు నిర్వహించబడుచున్నవి. ప్రతిరోజు 6.700 స్టేషన్లకు పైగా 10,000 రైళ్లు నడుపబడుచున్నవి. సుమారు 5.5 మిలియన్ల ప్రయాణీకులు ప్రయాణం చేయుచున్నారు. అనగా దేశము జనాభాలో 1 శాతం మరియు ప్రతిరోజు ఒక మిలియన్ టన్నుల భయిటు తీసుకొని పోబడుచున్నది. పబ్లిక్ వెహికిల్‌లో తృతీయ ప్రధానాశాలలో మొత్తంలో సుమారు 31.5 శాతం ప్రత్యేకరమైన కార్యక్రమాల క్రింద ఖర్చుపెట్టబడినది.

తృతీయ ప్రధానాశాలలో సుమారు 1582 కోట్లు రైల్వేలకు కేటాయించబడింది తృతీయ ప్రధానాశాలకు సంవత్సరంలో 245 మిలియన్ టన్నుల రవాణాకై యీ పైకం ఖర్చుపెట్టబడింది.

భారతీయ రైల్వేలలో సెంట్రల్ రైల్వేలు అత్యంత ప్రధాన స్థానం అక్రమించి ప్రముఖంగా దేశ పేరలో పాల్గొనుట గర్వించతగిన విషయం. దీనిలో పెంచి, బాంబాయ్, సింగరేణి బొగ్గు గనులనుండి భారీఎత్తున బొగ్గు రవాణాచేయుట విటికోడు వాగపూర్ ఎమిపమున ఉమ్మర్‌లో నేషనల్ కోల్ కెమికల్ మెంటు కార్పొరేషన్ చే ఒక కొత్త కాలరీ ప్రారంభించబడినది యీ కొత్త కాలరీలో ఉత్పత్తి అయ్యే బొగ్గు కూడా సెంట్రల్ రైల్వే ద్వారానే రవాణా జరుగవలసి యున్నందున రైల్వే ట్రాఫిక్ లో అభివృద్ధి అవసరమై యున్నది.

కుర్లా - కాజా మధ్య నడచుచున్నవరి క్రమల భారీ సంఖ్యను నిర్వహించుటకై కాజాలో ఒక పెద్ద గుడ్స్‌షెడ్ నిర్మాణమునకు ప్రతిపాదించబడింది. ఈనాడు 1962 - 68 లో భారతీయ రూపాయి ధరించింది. స్వలంపొందేవిధిలో సహా ప్రాథమిక కార్యక్రమాలు పురోభివృద్ధిలో వున్నవి. అదనపు మెయిన్ లైనులలో నిర్వహించుటకు బొంబాయి వి. టి లో అదనపు ప్లాట్‌ఫారము హెచ్చింపు ఏర్పాటు చేయుట వి. టి. నుండి వాడి బందర్‌కుపారిల్స్ ట్రాఫిక్ నిర్వహణ మార్పుకు ప్రధానం చేయుట అంచనా ఖరీదు రూ. 24.90 లక్షలు. ఈ పురోభివృద్ధి పనులకు ప్రాథమిక చర్యలు తీసుకోబడినవి భారీసంఖ్యలో ఇతర గుడ్స్ షెడ్‌ల అభివృద్ధిపనులు కూడా తృతీయ ప్రధానాశాలలో ప్రారంభించబడినవి

అదనపు క్రాసింగ్ స్టేషన్లు

కొన్నిశాఖలలో లైనులకి హెచ్చింపునకు 28 క్రాసింగ్స్ స్టేషన్ల ఏర్పాటుకు తృతీయ ప్రధానాశాలలో ఉద్దేశించబడింది. ఇదులో 16 శాఖలు రవాణాకు తెరువబడినవి, ఇగత్‌పురి భూసావల్ ప్రాజెక్టు-మార్గములలో విద్యుదీకరణ ఇగత్‌పురి, భూసావల్ శాఖలో రు.18.18 కోట్ల అంచనా ఖరీదుతో 25 కెవి ఎసి ట్రాక్షన్ నిర్వహించుట అన్ని సక్రమముగా జరిగే యెడల మొదటి దశ ఇగత్‌పురి - వండ్ గామ్ విద్యుదీకరణ ఈ సంవత్సరము డిసెంబరుకు పూర్తి చేయవచ్చును రెండవదశ 67 మార్చికి పూర్తి కావచ్చును.

ముగింపు

దేశపురోభివృద్ధిలో వాలుగవసైలు రాయి అయిన కాల్గవ ప్రధానాశాలలో ప్రవేశించుచున్నాము. సెంట్రల్ రైల్వేలో జరుగుచున్న యీ సముఖ పాత్ర దేశానికే గర్వకారణం భారత ప్రజలు శాంతి సౌఖ్యాలు పొందుటకు సెంట్రల్ రైల్వే కారణముగా ఉంటుంది.

ఖరీదు - రు.10.60 కోట్లు.

దిగువనుదాహరించిన ఉద్దేశ్యములు నెరవేర్చుటకయి కట్ని-సింగ్‌రౌలి మధ్య కొత్త బ్రాడ్ గేజ్ రైలు నిర్మాణానికి ఆదేశించింది.

(1) కట్ని ద్వారా సింగ్‌రౌలి బొగ్గు గనులకు పశ్చిమమధ్య ఇండియాలకు బొగ్గుసరఫరా

(2) బెంగాల్, బిహార్ బొగ్గుగనుల నుండి పశ్చిమ, మధ్య ఇండియాకు గారాపారోడ్-ఉరాట్నలనెంటబొగ్గు రవాణామార్గ మొగల్‌సరాయ్‌పై పతితిని తగ్గించుట.

(3) ఈ ప్రాజెక్టు రైలువల్ల దేశపు ఆదాయ; ఆర్థిక, సాంస్కృతికరంగములలో ఆశ్చర్యకరమైనవి అభివృద్ధి ఈ ప్రాజెక్టు క్రింద రైల్వేలైనుపొడవు 254 కిలోమీటర్లు దీనిలో కుండి కొంతభాగం కట్ని నుండి బిలాస్‌పూర్ వరకుగల 104 కిలోమీటర్ల సెంట్రల్ రైల్వే క్రిందవున్నవి. పనులు పురోభివృద్ధియందుగా జరుగుచున్నవి. మిగతా 150 కిలోమీటర్ల రైలు పని ఉత్తరరైల్వే క్రింద వున్నది. పనులు పురోభివృద్ధియందుగా జరుగుచు 1969 మార్చికి రవాణాకు ఏర్పాటు చేయుచున్నారు.

చతుర్థ పంచవర్షప్రణాళిక

చతుర్థ ప్రణాళిక చివరి సంవత్సరములో రైల్వేలు సుమారు 820 మిలియన్ టన్నుల రవాణా చేయుటకు ఊహించబడుతున్నది. ఈ ప్రణాళిక కాలంలో కావలసిన రైలుమార్గ పరికరాలు చుట్టుపక్కల రైల్వేలోద్దేశించిన కమిటీ నియమించబడినది. ఈ కమిటీ పరిశీలించి 4వ ప్రణాళిక సమయమున ఏర్పాటుకేసి చానిలో ఉత్తర-దక్షిణ ట్రంక్ మార్గపు కత్తిని అభివృద్ధిపరుచుట కొత్త లైనుల వేయుట ప్రస్తుతము జరుగుచున్న పనుల త్వరితంగా పూర్తిచేయుట మొదలగు వాటిని నిర్వహించబడును. మరియు ఢిల్లీ-విజయవాడ-ఉత్తర-దక్షిణ ట్రంక్ మార్గములో సుమారు 4300 కిలోమీటర్లు డబ్లింగ్‌కయి సిఫారసు చేయబడింది మొదటి రెండు సంవత్సరాలలో అవసరమైనంత వరకు పనులు పూర్తి చేయుట నిర్వహించి రవాణా యోగ్యతకు తీసుకొనుట సెంట్రల్ రైల్వే ప్రధానాశాలలో ప్రారంభించి తదనుగుణ

సౌత్ సెంట్రల్ జోన్ ఏర్పాటు

సికింద్రాబాదు, పరాన్ కార్యస్థానముగా మధ్య దక్షిణ రైల్వేలలోని కొంత భాగము కలుపుతూ సౌత్ సెంట్రల్ రైల్వే పేరుతో ఒక కొత్త జోన్ ఏర్పాటు చేయుటకు నిర్ణయం అయిన అయింది ఈ సందర్భంలో కొత్త అధికారి స్టేషన్ అధికారి, కనకపు స్టాఫ్ వర్క్స్, ఫ్యాక్టరీ యేర్పాటుకయి రైల్వేలోస్థితి 38.2 కోట్ల రూపాయల ఖర్చుతోయుచలపరిచబడినది కొత్తజోను కయిరిక్రిందికాకుండా సూర్యనుస్టాఫ్ కొరకు రు. 2 కోట్ల ఖర్చుతో అంచనా వేయబడిన 93 అధికారుల క్వార్టర్లు 1152 స్టాఫ్ క్వార్టర్లు మరియు రు. 95 లక్షలతో 25 లక్షల వరకు టపుకుల అంకుస్తు కొత్తగా నిర్మాణముకయి ప్రతిపాదించ బడింది. ఈ నిర్మాణపు పనులన్నియు తీసుకొని ప్రాధాన్యత పద్ధతులపైన 1980 సెప్టెంబర్ వరకు 60,000 చదరపు టపుకుల ఆఫీసు వసతి, మరియు అన్ని ఆఫీసు క్వార్టర్ల నిర్మాణం పూర్తి చేయుటకు ఏర్పాట్లు త్వరితంగాజరుగుచున్నవి.

ముగింపు

సెంట్రల్ రైల్వేపురోభివృద్ధి కార్యక్రమాలలో అత్యంత పుత్సాహంతో ముందంజవేయుచు ప్రణాళికల టార్గెట్లను తృప్తికరంగా పూర్తి చేయుచున్నందుకు అభినందించవలసి యున్నది. దేశీయ అధికారి, వాణిజ్య పారిశ్రామిక రంగముల పురోభివృద్ధికి తగినంతగా తమ పనులన్నిటిని సమర్థవంతముగా పూర్తిచేయుచు దేశసంపదకు తంగామిరంగా నిలిచియున్నది. భారతదేశానికి, భారతజాతి పురోభివృద్ధికి ఎల్లప్పుడు పేరచేయుటకు కంకణం ధరించి యున్నది.

దేశములో ఎలెక్ట్రిక్ రైలు బండ్లు

హెచ్. డి. అవస్తే

(రైల్వే విద్యుదీకరణ సంస్థ జనరల్ మేనేజరు, చీఫ్ ఇంజినీరు)

